ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
09-11-2024
శనివారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 64 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి



## మళ్లీ యాదగిరిగుట్టే...

- యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న సిఎం రేవంత్
- టిటిడి తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు

**జయభేరి, యాదాద్రి భువనగిరి నవంబర్ 8:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి లక్ష్మీనరసింహ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్యమంత్రికి అర్చకులు వేదాశీర్వచనం చేసిన అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. హైదరాబాద్ నుంచి యాదిగిరిగుట్టకు సిఎం రేవంత్ రెడ్డి హెలికాప్టర్‌లో వచ్చారు. రేవంత్‌రెడ్డి మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. యాదాద్రి పేరును మారుస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. యాదాద్రి బదులు యాదగిరిగుట్టగా పేరు మార్చాలని అధికారులను ఆదేశించారు. ఇకపై రికార్డుల్లో ఇదే కొనసాగించాలని సూచించారు. ఇక టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. యాదాద్రి ఆలయ అభివృద్ధిపై జరిగిన సమీక్షలో రేవంత్ ఈ నిర్ణయం తీసుకున్నారు.

...మిగతాది 2 లో



# మూసీ వెంట పాదయాత్ర

2 లో

### భీమలింగేశ్వరుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన

పరివాహక ప్రాంత ప్రజలు కోరుకుంటున్నట్టుగానే సంగెం భీమలింగేశ్వరుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. కాలుష్య కాసారంగా మారిన మూసీకి పునరుజ్జీవం తేవాలని జన్మదినం రోజున పాదయాత్ర చేసి సంకల్పం తీసుకున్నారు. వలిగొండ మండలం సంగెం గ్రామం చేరుకుని సంగమస్థలి మూసీ ఒడ్డున భీమలింగం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పడవలో ప్రయాణించి కలుషితాలతో ప్రవహిస్తున్న మూసీ ప్రవాహాన్ని పరిశీలించారు. మూసీ వెంట పాదయాత్ర చేస్తూ స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.

## పంచాయితీలకు పవన్ గుడ్ న్యూస్



**విజయవాడ, నవంబర్ 8:**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సర్పంచ్‌లకు గుడ్ న్యూస్ చెప్పారు. 15 ఫైనాన్స్ డబ్బులు త్వరలోనే అకౌంట్లలో జమవుతాయని స్పష్టం చేశారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో గురువారం సర్పంచులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశానికి పంచాయతీరాజ్ శాఖ అధికారులు సైతం హాజరయ్యారు. ఈ భేటీలో మొత్తం 16 అంశాలను సర్పంచ్‌లు పవన్ ముందుంచారు. కనీసం సిబ్బంది జీతాలు ఇవ్వడానికి కూడా డబ్బులు లేవని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేయగా.. త్వరలోనే గ్రామ పంచాయతీ ఖాతాల్లో నిధులు జమ అవుతాయని స్పష్టం చేశారు. అలాగే, రాజధానిలో భవన నిర్మాణం కోసం 2 ఎకరాల స్థలం అడగ్గా..

2 లో

## అరెస్ట్ కు కేటీఆర్ సిద్ధమవుతున్నారా...



**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 8:**

అరెస్టులకు భయపడబోనని రెండు నెలలు జైల్లో పెట్టిన యోగా చేసి ఫిట్‌గా తయారయ్యి పాదయాత్ర చేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. గత వారం రోజుల నుంచి కేటీఆర్ ఏదో ఓ సందర్భంలో అరెస్టుల గురించి మాట్లాడుతున్నారు. ఆయనకు తనను అరెస్టు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని విశ్వసనీయమైన సమాచారం అందిందేమో కానీ.. మంత్రి పొంగులేటిపై తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. తాను జైలుకెళ్లడం ఏమో కానీ పొంగులేటి వెళ్తాడని మండి పడుతున్నారు. తాజాగా మరోసారి అలాంటి వ్యాఖ్యలే చేశారు. లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చినందుకు అరెస్టు చేస్తారా అని ప్రశ్నిస్తున్నారు.

2 లో



## మళ్లీ హైడ్రా యాక్షన్ షురూ..

**జీహెచ్ఎంసీలో పార్కులు, ఫుట్ పాత్‌లు, నాలాలు, రోడ్లను ఆక్రమించిన వారిపై ఫోకస్**

**నోటీసులు అందుకున్న 15 రోజుల్లో తొలగించకపోతే కూల్చివేస్తామని**

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 8:**

హైదరాబాద్ నగరంలో హైడ్రా మళ్లీ యాక్షన్ మొదలు పెట్టింది. గ్రేటర్‌లో ప్రభుత్వ స్థలాలు ఆక్రమించిన 50 మందికి శుక్రవారం నోటీసులు జారీ చేసింది. జీహెచ్ఎంసీలో పార్కులు, ఫుట్ పాత్‌లు, నాలాలు, రోడ్లను ఆక్రమించిన వారిపై హైడ్రా అధికారులు ఫోకస్ పెట్టారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమించిన వారు... నోటీసులు అందుకున్న 15 రోజుల్లో తొలగించకపోతే కూల్చివేస్తామని హైడ్రా అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ బాధ్యతలను పూర్తిస్థాయిలో హైడ్రాకు అప్పగిస్తూ తెలంగాణ ప్రభుత్వం


...మిగతాది 2 లో

## పంట కాలిస్తే భారీ జరిమానా...

**జయభేరి, న్యూఢిల్లీ, నవంబర్ 8:**

దేశ రాజధాని ఢిల్లీని కాలుష్యం కమ్మేస్తోంది. ఎక్కడ చూసినా మసక మసకగానే కనిపిస్తోంది. ఉదయం పదైనా సూర్యుడు కనిపించని పరిస్థితులున్నాయక్కడ. దీంతో నగరవాసులు నరకం చూస్తున్నారు. బయట అడుగు పెట్టాలంటేనే బెంబేలెత్తిపోతున్నారు. అంతలా ఊపిరి పీల్చుకోనివ్వకుండా ఉక్కిరి బిక్కిరి చేస్తోందీ ఎయిర్ పొల్యూషన్. దీనికి తోడు పక్కనే ఉన్న పంజాబ్, హర్యానాలో తగలబెట్టిన పంట వ్యర్థాల నుంచి వస్తున్న కాలుష్యం ఢిల్లీని మరింత భయభ్రాంతులకు గురిచేస్తోంది. ఇటు కాలుష్య నియంత్రణకు ఎన్ని చర్యలు చేపట్టినా, సుప్రీం కోర్టు పలుమార్లు సీరియస్ అయినప్పటికీ ఎలాంటి ఫలితం ఉండట్లేదు. దీంతో కేంద్ర ప్రభుత్వం కాలుష్య నివారణకు కీలక నిర్ణయం తీసుకుంది.పంట వ్యర్థాలను దహనం చేయాలంటే వణుకుపుట్టేలా జరిమానాలను రెట్టింపు చేస్తూ నిబంధనలను సవరించింది కేంద్ర ప్రభుత్వం. 30 వేల వరకూ జరిమానాను పెంచేసింది. కేంద్ర నిబంధనల ప్రకారం.. రెండు ఎకరాల్లోపు భూమి ఉన్న రైతులకు 5 వేల రూపాయల జరిమానా విధించనున్నారు. రెండు నుంచి ఐదు ఎకరాల మధ్య ఉన్న వారికి 10 వేలు, ఐదెకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతులకు 30 వేల వరకూ జరిమానా విధించనున్నట్లు కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. మరి కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై పంజాబ్, హర్యానా రైతులు ఎలా స్పందిస్తారు...? గతంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన పలు వ్యవసాయ చట్టాలను వ్యతిరేకించిన రైతు సంఘాలు ఈ నిర్ణయంపై ఎలా రియాక్ట్ అవుతారన్నది ఆసక్తికరంగా మారింది...

## ప్రశ్నించే వారిపై కేసులు పెట్టారు



2 లో

ఆర్థిక నేరగాళ్ళ నుంచి ఆకు రౌడీల దాకా, రాజకీయ ముసుగులో వైసీపీ నేతలు అనేక దారుణాలు చేశారు. శాంతిభద్రతల గురించి జగన్ మాట్లాడటం విడ్డూరం. జగన్, ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని హోం మంత్రి అనిత అన్నారు. మన రాష్ట్ర పరువు, ప్రతిష్ఠను జగన్ ఎప్పుడో తీసేశారు.ఐదేళ్ల పాలనలో ఏం చేశారనే దానిపై జగన్ మాట్లాడాలి. వైసీపీ హయాంలో ఎన్ని నేరాలు జరిగాయో లెక్కలు చూడండి. ఎన్ని నేరాలు జరిగినా జగన్ ఐదేళ్లపాటు మాట్లాడలేదు.

▶▶ మొదటిపేజీ తరువాయి

## మూసీ వెంట పాదయాత్ర

సంగెం నాగిరెడ్డిపల్లి రోడ్డు మార్గంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో ప్రసంగించారు. మూసీ కాలుష్య కాసారంగా మారిన కారణంగా తలెత్తుతున్న విష పరిణామాలను వివరించారు. జన్మదినం రోజున శివయ్యను దర్శించుకుని మూసీ పునరుజ్జీవం చేస్తామన్న సంకల్పం తీసుకోవడంతో జన్మ ధన్యమైందిగా భావిస్తానని చెప్పారు. మూసీ పునరుజ్జీవ సంకల్పంలో భాగంగా 2025 జనవరి మొదటి వారంలో మూసీ కృష్ణా నదిలో కలిసే వాడపల్లి నుంచి చార్మినార్ వరకు పాదయాత్ర చేపడుతానని ప్రకటించారు. మూసీ కాలుష్యం అణుబాంబుకన్నా ప్రమాదకరంగా మారిందని, పరీవాహక ప్రాంతాలకు వరంగా ఉండాల్సిన మూసీ శాపంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు మూసీ ప్రక్షాళనను అడ్డుకోవాలని చూస్తున్నారని, అలా చేస్తే పౌరుషాల గడ్డ నల్గొండ జిల్లా ప్రజలు తగిన సమాధానం చెబుతారని అన్నారు. అనంత పద్మనాభుడి పాదాల చెంత పుట్టిన మూసీని ప్రక్షాళన చేయడానికి దేవుడు తనకు ఒక అవకాశం ఇచ్చారని, ప్రతి ఒక్కరూ జెండాలు, ఎజెండాలు పక్కన పెట్టి ప్రజలను కాపాడాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. రేవంత్ రెడ్డి పైన నల్గొండ గద్దర్ నర్సన్న పాడిన కొత్త పాటను విడుదల చేశారు. అలాగే సంగెం గ్రామానికి చెందిన సురుకంటి రాజేందర్ మూసీ ప్రక్షాళన అంశంపై రాసిన పుస్తకాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

## మళ్లీ యాదగిరిగుట్టే...

యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అధికారులకు స్పష్టం చేశారు సీఎం రేవంత్. టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు కావాల్సిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఉండేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. టీటీడీ స్థాయిలో బోర్డుకు ప్రాధాన్యత ఉండేలా పూర్తి అధ్యయనంతో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు.గోశాలలో గోసంరక్షణకు ఒక ప్రత్యేక పాలసీని తీసుకురావాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. గోసంరక్షణకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించుకోవాలన్నారు. గతంలో కొండపై నిద్ర చేసేందుకు భక్తులకు అవకాశం ఉండేదని గుర్తుచేసిన సీఎం.. కొండపై నిద్ర చేసి మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విమాన గోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలన్నారు.బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్ లో ఉన్న భూసేకరణను పూర్తి చేయాలన్నారు. అందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని స్పష్టం చేశారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు పూర్తి చేయాల్సిందేనని తేల్చిచెప్పారు. మరో వారంరోజుల్లో పూర్తి వివరాలు, ప్రపోజల్స్‌తో రావాలని అదేశించారు.ఆలయానికి సంబంధించి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశించారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి రిపోర్ట్ అందించాలని చెప్పారు. ఇకనుంచి యాదాద్రి బదులుగా అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగా వ్యవహారికంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం వలిగొండ మండల సంగెం గ్రామ శివారులోని భీమలింగం కత్వ నుంచి మూసీ నది వెంట సిఎం రేవంత్ రెడ్డి పాదయాత్ర నిర్వహిస్తారు. భువనగిరి మండలం మీదుగా బొల్లెపల్లి నుంచి వలిగొండ మండలం సంగెం సమీపంలోని భీమలింగం కత్వ వద్దకు చేరుకుంటారు. భీమలింగం, ధర్మారెడ్డి కాల్వల్ని సందర్శిస్తారు. అనంతరం మూసీ పరీవాహక ప్రాంత రైతులతో సమావేశం అవుతారు. ప్రభుత్వం మూసీ పునరుజ్జీవనం ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ నేపథ్యంలో మూసీ నది వెంట సీఎం రేవంత్ రెడ్డి పాదయాత్ర ప్రాధాన్యత సంతరించుకుంది.

## అరెస్ట్ కు కేటీఆర్ సిద్ధమవుతున్నారా...

అక్రమంగా అరెస్టు చేస్తే జైలుకెళ్లేందుకు సిద్ధమేనని అంటున్నారు. ఫార్ములా ఈ కార్ కేసు విషయంలో జరిగిన రూ. 55 కోట్ల గల్లంతు వ్యవహారంలో తనను అరెస్టు చేస్తారని కేటీఆర్ మానసికంగాగా ప్రిపేర్ అయిపోతున్నారు. ఫార్ములా ఈ రేసు కోసం తాము నిర్వహణ సంస్థకు రూ. 55 కోట్లు ఇచ్చామన్నది నిజమేని అయితే అది ప్రభుత్వ నిర్ణయం అన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కోసం ఆ రేసు నిర్వహించామన్నారు. అంతకు ముందు స్పాన్సర్ చేసిన గ్రీన్ కో కంపెనీ రెండో విడత స్పాన్సర్ చేయలేదని.. అందుకు నిర్వహణ ఖర్చును తామే భరిస్తామని నిర్వహణ కంపెనీకి చెప్పామన్నారు. అందులో భాగంగానే రూ. 55 కోట్లు బదిలీ చేశామన్నారు. ఈ రేసును క్యాన్సిల్ చేసినందునకు.. రేవంత్ రెడ్డిపైనే కేసులు పెట్టాలన్నారు. అసలు ఈ వివాదంలో ఆరోపణలు చాలా తీవ్రంగా ఉన్నాయి. రూ. 55 కోట్లు విదేశీ కంపెనీకి బదిలీ చేశారు కానీ దానికి సంబంధించి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని తెలుస్తోంది. ప్రభుత్వ ఖజానా నుంచి డబ్బులు బయటకు వెళ్లాలంటే చాలా ప్రాసెస్ ఉంటుంది. . కానీ హెచ్ఎండీఏ నిధులను బదిలీ చేయడానికి కనీసం చిన్న అనుమతి కూడా ఎవరూ ఇవ్వలేదని తెలుస్తోంది. ప్రభుత్వ నిర్ణయం అని కేటీఆర్ చెబుతున్నా.. కేబినెట్ లో కనీసం నిర్ణయం తీసుకోలేదని ఏసీబీ వర్గాలు చెబుతున్నాయి. ఈ అంశంపై ఇప్పటికే కేటీఆర్ చెబితేనే బదిలీ చేశామని నాటి కీలక అధికారి అర్వింద్ కుమార్ స్పష్టమైన వివరణ ప్రభుత్వానికి ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఏసీబీ త్వరలో నోటీసులు జారీ చేస్తుందని ప్రచారం జరుగుతున్న సమయంలో అరెస్టుకు తాను సిద్ధమని కేటీఆర్ అంటున్నారు.కేటీఆర్ మాజీ మంత్రి. మంత్రిగా ఉన్నప్పుడు చేసిన పనుల వల్ల ఇప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేయాలంటే గవర్నర్ అనుమతి కూడా తప్పనిసరి. ఇప్పటికే గవర్నర్ కు ఏసీబీ అధికారులు అరెస్టు అనుమితి కోసం దరఖాస్తు చేసుకున్నట్లుగా తెలుస్తోంది. గవర్నర్ వైపు నుంచి ఇంకా అనుమతి వచ్చిదో రాలేదో తెలియదు. కానీ గవర్నర్ తో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం మంచి సంబంధాలు మెయిన్‌టెయిన్ చేస్తోంది. అందుకే కేటీఆర్ రాజ్ భవన్‌లో కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపిస్తున్నారు.

## పంచాయితీలకు పవన్ గుడ్ న్యూస్

సానుకూలంగా స్పందించారు. 'సర్పంచ్‌ల డిమాండ్లలో కీలకమైనవి గుర్తించి పూర్తి చేశాం. కేరళ అధికారి కృష్ణతేజను డిప్యుటేషన్‌పై తీసుకొచ్చాం. ఆయన సహకారంతోనే గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచిస్తున్నాం. నా పేషీలో ప్రజలకు మేలు చేద్దామన్న అధికారులు ఉండడం నా అదృష్టం. గ్రామీణ అభివృద్ధికి కేంద్రం, రాష్ట్రం కట్టుబడి ఉంది.' అని పవన్ పేర్కొన్నారు.గత ప్రభుత్వం వాలంటీర్లను మోసం చేసిందని పవన్ మండిపడ్డారు. పార్టీలపరంగా విభేదాలు ఉండొచ్చు కానీ.. అభివృద్ధి కోసం అందరూ కలిసి పని చేయాలని అన్నారు. 'జీతాలు పెంచాలని జీవోలో ఎక్కడా లేదు. వైసీపీ గ్రామ వాలంటీర్లను దారుణంగా మోసం చేసింది. వారికి ఇచ్చిన మాటను నెరవేరుద్దామని చూస్తుంటే ఎక్కడా జీవోలో వాళ్లు లేరు. అవి ఉద్యోగాలే కావు. ఇదొక సాంకేతిక సమస్యగా మారింది. ఓ వైపు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడం సహా అన్ని వ్యవస్థలను బలోపేతం చేయాలి. కీలక పంచాయతీరాజ్ శాఖని మరింత బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఎంపీ నిధుల ద్వారా కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తాం. 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు రూ.750 కోట్లు 30 వేల పనులకు ఇంకో నెల రోజుల్లో విడుదలవుతాయి. గత ప్రభుత్వం నిధులు మన ప్రభుత్వం ఎక్కడా ఆపట్లేదు. గత ప్రభుత్వం 12,900 గ్రామ పంచాయతీల్లోని రూ.8,629 కోట్ల నిధులు వాడేసుకున్నారు. తిరిగి వాటిని జమ చేయాలని కోరుతున్నారు. ఈ అంశాలను సీఎం, ఆర్థిక శాఖ దృష్టికి తీసుకెళ్తాను. ఈ విషయాన్ని కేబినెట్ లో చర్చిస్తాను. పెండింగ్ నిధుల విడుదలకు కేబినెట్ లో చర్చించి ఆమోదం తెలుపుతాం.' అని పేర్కొన్నారు.'ప్రధాని మోదీ కూడా గ్రామీణాభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారు. గత ప్రభుత్వం బాధ్యత లేకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించింది. సరిచేయడానికి చంద్రబాబు అనుభవం కీలకంగా మారింది. పంచాయతీలను బలోపేతం చేసేందుకు చంద్రబాబు నాయకత్వంలో పనిచేస్తున్నాం. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతీ గ్రామానికి తాగునీరు అందిస్తాం. చెరువుల్లో పూడికలు తీసి, నీరు కలుషితం కాకుండా చూడాలి. పంచాయతీరాజ్ వ్యవస్థలో అవినీతిని నిర్మూలించేలా చర్యలు తీసుకుంటాం.' అని పవన్ తెలిపారు.

# భారత్ కు కలిసివచ్చినట్టేనా

అగ్రరాజ్యం అమెరికాలో అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్ సాధించిన విజయం ప్రపంచవ్యాప్తంగా విస్తృత చర్చకు దారితీసింది. యావత్ ప్రపంచంపై ఆ దేశం ప్రభావం అలాంటిది. 90వ దశకం తర్వాత నుంచి ఆ దేశం భారతదేశంపై చూపే ప్రభావం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ట్రంప్ గతంలోనూ ఒక పర్యాయం అమెరికా అధ్యక్షుడిగా పనిచేయడం, కొన్ని అంశాలపై ఆయన నిక్కచ్చి వైఖరి గురించి భారతదేశానికి, అమెరికాలో స్థిరపడ్డ భారతీయులకు ఇప్పటికే తెలుసు కాబట్టి.. "ట్రంప్ గెలిస్తే భారతదేశానికి లాభం.. అమెరికాలో స్థిరపడ్డ భారతీయులకు మాత్రం నష్టం" అన్న అభిప్రాయం చాలామందిలో నెలకొంది.



✍ జయభేరి, వాషింగ్టన్, న్యూఢిల్లీ, నవంబర్ 8:

ఈ పరిస్థితుల్లో ట్రంప్ విజయం భారత్‌కు వరమా లేక శాపమా అన్న విశ్లేషణ చాలా అవసరం. ముందుగా సానుకూలాంశాలను చర్చించుకుందాం.అమెరికా విదేశాంగ విధానంలో ట్రంప్ ఆసియా దేశాల్లో భారత దేశానికే అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. గత పాలకులు మాత్రం పాకిస్తాన్‌కు ఇతోధికంగా సహకరిస్తూ పరోక్షంగా భారతదేశానికి నష్టం కలిగిస్తూ వచ్చారు. కానీ ట్రంప్ హయాంలోనే భారత్‌అమెరికా సంబంధాలు బలోపేతమయ్యాయి. ఆయన హయాంలోనే అమెరికాతో భారత్ అతి పెద్ద రక్షణ ఒప్పందం చేసుకుంది. అంతేకాదు, మూలనపడ్డ క్వాడ్ కూటమి (భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్)ని పునరుద్ధరించడంలో ట్రంప్ కీలక పాత్ర పోషించారు. భారతదేశానికి సరిహద్దుల్లో సమస్యలు సృష్టించడంతో పాటు భారత మార్కెట్ పై గుత్తాధిపత్యానికి ప్రయత్నాలు చేస్తున్న చైనా పట్ల ట్రంప్ అనుసరించే వైఖరి మన దేశానికి కలిసొచ్చే అంశం.భారతదేశానికి చిరకాల మిత్రదేశం రష్యా పట్ల ట్రంప్ వైఖరి డెమోక్రాట్ల మాదిరిగా లేదు. పైగా రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్‌తో ట్రంప్‌కు సత్సంబంధాలు ఉన్నాయి. ఉక్రెయిన్‌రష్యా యుద్ధం మొదలైన తర్వాత భారత్ ఏ పక్షానికి మద్దతు ఇవ్వకుండా తటస్థ వైఖరిని అవలంబిస్తూ రష్యాతో సత్సంబంధాలను కొనసాగించింది. ఇది పశ్చిమ దేశాలకు నచ్చలేదు. ఇప్పుటు ట్రంప్ రాకతో ప్రపంచ పరిణామాల్లో చోటుచేసుకునే మార్పులు భారత్‌కు అనుకూలంగా మారతాయని ఆశించవచ్చు. ఎందుకంటే.. ట్రంప్ కూడా భారత్ మాదిరిగానే ఉక్రెయిన్ – రష్యా యుద్ధానికి ముగింపు పలకాలని, చర్చలతోనే పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నారు.భారత్‌లో ప్రజాస్వామ్యం, మత స్వేచ్ఛ గురించి అమెరికా ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తూ భారత అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూ ఉంటుంది. కానీ ట్రంప్ హయాంలో అలాంటి జోక్యమేదీ కనిపించలేదు. ఆయన అధ్యక్షుడిగా ఉన్నప్పుడే ఆర్టికల్ 370ని రద్దు చేసింది. పైగా మోదీట్రంప్ మధ్య వ్యక్తిగత స్థాయిలో కూడా మంచి సంబంధాలున్నాయి. గత ఎన్నికల్లో ట్రంప్ కోసం మోదీ అమెరికాలో పరోక్షంగా ప్రచారం కూడా చేశారు. అలాగే గుజరాత్ వచ్చినప్పుడు ట్రంప్ సైతం మోదీని కొనియాడి తమ స్నేహాన్ని చాటుకున్నారు. కాబట్టి రానున్న నాలుగేళ్ల పాటు భారత అంతర్గత వ్యవహారాల్లో అమెరికా జోక్యం, వ్యాఖ్యానాలు ఉండబోవని ఆశించవచ్చు.వాణిజ్యం విషయంలో భారత్ విధానాలను ట్రంప్ తప్పుబడుతూ వచ్చారు. భారత్ దిగుమతి చేసుకునే అమెరికా ఉత్పత్తులపై అధిక పన్నులు, సుంకాలు విధిస్తున్నామని, తద్వారా వారి వ్యాపారం సాగడం లేదన్నది ట్రంప్ మనోగతం. అదే సమయంలో భారత్ నుంచి అమెరికా దిగుమతి చేసుకుంటున్న సేవలు, వస్తువులపై ఆ దేశం విధిస్తున్న పన్నులు, సుంకాలతో పోల్చితే.. భారత్ విధిస్తున్న పన్నులు చాలా ఎక్కువగా ఉన్నాయని, ఇది వాణిజ్యంలో సమతుల్యత లేకుండా చేస్తుందని ఆయన ఆరోపిస్తున్నారు. నిజానికి 4 దశాబ్దాల క్రితం అమెరికా వాణిజ్యం ప్రపంచమంతా విస్తరించగా, నేడు అమెరికా మార్కెట్‌ను చైనా ఆక్రమించుకుంది. ఐటీ వంటి సేవా రంగాన్ని భారత్ ఆక్రమించుకుంది. దీంతో స్థానిక పరిశ్రమలకు వ్యాపారం లేకుండా పోయింది. స్థానిక యువతకు ఉద్యోగాలు లేకుండా పోయాయి. అందుకే భారత్ నుంచి వచ్చే ఉత్పత్తులపై 20% ఏకరూప సుంకం విధించాలని, చైనా నుంచి వచ్చే వస్తువులపై 60% సుంకం విధించాలని ట్రంప్ డిమాండ్ చేస్తున్నారు. ఒకవేళ ఇదే జరిగితే భారత జీడీపీ స్వల్పంగా దెబ్బ తినే అవకాశం ఉంది. కొందరు ఆర్థికవేత్తల అంచనాల ప్రకారం 2028 నాటికి భారత జీడీపీ 0.1% మేర కుదించుకుపోవచ్చు.ఇది భారతీయులపై తీవ్ర ప్రభావం చూపే అంశం. అమెరికాలో లక్షల సంఖ్యలో భారతీయులు వర్క్ వీసాపై పనిచేస్తున్నారన్న విషయం అందరికీ తెలుసు. మరీ ముఖ్యంగా వారిలో దక్షిణాది రాష్ట్రాల వారు, అందులోనూ తెలుగు రాష్ట్రాలకు చెందినవారు అధిక సంఖ్యాకులు. భారత్ సహా ఆసియా దేశాల వచ్చే వారు అధిక జీతాలు పొందే ఉద్యోగాలు తన్నుకుపోతున్నారని, కింది స్థాయి ఉద్యోగాలను మెక్సికన్, లాటిన్ అమెరికన్, ఆఫ్రికన్ దేశాలవారు తన్నుకుపోతున్నారని అమెరికా సమాజం భావిస్తోంది. దీంతో స్థానిక అమెరికన్లు నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. దేశ జనాభాలో 60% వరకు ఉన్న స్థానిక అమెరికన్లలో ఈ అంశంపై నెలకొన్న అసహనమే ట్రంప్ విజయానికి కారణమైందని కూడా అర్థం చేసుకోవచ్చు. ట్రంప్ గతంలోనూ హెచ్ 1 బి వీసాల జారీ విషయంలో అనేక సరికొత్త ఆంక్షలు తీసుకొచ్చి కఠినతరం చేశారు. అమెరికా వికాసానికి హెచ్ 1 బి ఒక ముప్పుగా మారిందని కూడా వ్యాఖ్యానించారు. అయితే గతంతో పోల్చితే భారతీయ వృత్తి నిపుణుల విషయంలో ఆయన కొంత సానుకూల వైఖరి కనబరుస్తున్నారు. అమెరికాలో శాశ్వత నివాసం కోసం ఎదురుచూస్తున్న భారతీయులకు గ్రీన్ కార్డ్ (శాశ్వత నివాసం కోసం ఇచ్చేవి) మంజూరు చేస్తారని ఆశిస్తున్నారు. ట్రంప్ నిలకడ లేని వ్యక్తిగా కూడా పేరొందారు. మిత్ర దేశాలైన జపాన్, సౌత్ కొరియాతోనూ పేచీకి దిగిన సందర్భాలున్నాయి. ఈ పరిస్థితుల్లో ట్రంప్ తమ దేశ వలస చట్టాలు, విధానాల్లో ఎలాంటి మార్పులు తీసుకొస్తారోనన్న ఆందోళన అక్కడున్న భారతీయులతో పాటు ఆ దేశానికి వెళ్లి స్థిరపడాలని కోరుకుంటున్న భారతీయుల్లో నెలకొంది.

## మళ్లీ హైడ్రా యాక్షన్ షురూ..

ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు అధికారులు హైడ్రా డైరెక్షన్‌లోనే నోటీసులు జారీ చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం జీవో (GO) 199 విడుదల చేసింది. గ్రేటర్ పరిధిలోని అక్రమ కట్టడాలన్నీ కూల్చివేసే అధికారాలను హైడ్రాకు ఇచ్చింది. జీహెచ్ఎంసీ చట్టంలో పలుమార్పులు చేసింది. జీహెచ్ఎంసీ చట్టంలో మున్సిపల్ శాఖ. 374B ప్రత్యేక సెక్షన్ చేర్చింది. దీంతో బల్దియాతో పాటు 27 మున్సిపాలిటీలు, 33 గ్రామాల పరిధిలో హైడ్రా దూకుడు పెంచనుంది.. ఇక నుంచి జీహెచ్ఎంసీ పరిధిలో ప్రభుత్వ ఆస్తులను పరిరక్షిస్తారు. అక్రమ కట్టడాలకు నోటిసులు జారీ నుంచి కూల్చివేతల వరకు అన్నీ హైడ్రా అమలు చేయనుంది.

**హైడ్రా నోటీసులు**

తాజా అధికారాలతో ఆక్రమణలకు సంబంధించి హైడ్రా నోటీసులు జారీ చేయనుంది. ఆయా నిర్మాణదారులు సంబంధిత అనుమతి పత్రాలు, అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించని పక్షంలో ఆర్డర్స్ జారీ చేస్తుంది. వారు ఇచ్చే వివరణ అప్పటికీ సహేతుకంగా లేకుంటే నిర్మాణం కూల్చివేత/సీజ్ చేసే అధికారం హైడ్రాకు ఉంటుంది. చెరువులు, పార్కుల్లో అక్రమ నిర్మాణాలపై ఆదిలో ఉక్కుపాదం మోపిన హైడ్రా... తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల నేపథ్యంలో కొంత కాలంగా ఆచితూచి వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఆక్రమణలకు సంబంధించిన ఫిర్యాదులపై క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టడంతోపాటు చెరువుల వాస్తవ విస్తీర్ణం, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ నిర్ధారణపై దృష్టి సారించింది. ఇందుకోసం సర్వే ఆఫ్ ఇండియా, ఎన్ఆర్ఎస్‌సీ సాంకేతిక సహకారం తీసుకుంటోంది.

**చట్టపరంగా ముందుకు..**

జీవో జారీ నేపథ్యంలో ఇక నుంచి చట్టపరంగా ముందుకు వెళ్లాలని సంస్థ భావిస్తోంది. వాస్తవానికి రోడ్లు, పార్కులు, చెరువుల్లో ఆక్రమణలను ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేసే అధికారాలు జీహెచ్ఎంసీతోపాటు మునిసిపాలిటీలకు ఉన్నాయి. కానీ, కూల్చివేతలపై హైకోర్టు అభ్యంతరాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో నోటీసుల జారీ, స్పీకింగ్ ఆర్డర్స్ తర్వాతే హైడ్రా నిర్ణయం తీసుకోనుంది. ఔటర్‌రింగ్ రోడ్డు వరకు హైడ్రా పరిధి ఉన్న నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ వరకు జీహెచ్ఎంసీ యాక్ట్ ప్రకారం, వివిధ ప్రాంతాల్లోని 27 మునిసిపాలిటీలు/కార్పొరేషన్ల పరిధిలో మునిసిపల్ చట్టం ప్రకారం ముందుకు సాగనున్నట్టు కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. తాజా జీవోతో హైడ్రా మరింత బలపడిందని, పూర్తి స్థాయిలో అధికారాలు వచ్చాయన్నారు. అనధికార భవనాలను కూల్చివేయడంతోపాటు ప్రభుత్వ స్థలాలు ఆక్రమించిన వారికీ హైడ్రానే నోటీసులు జారీ చేస్తుందని తెలిపారు.

## ప్రశ్నించే వారిపై కేసులు పెట్టారు

■ హోం మంత్రి అనిత

✍ జయభేరి, అమరావతి:



ఆర్థిక నేరగాళ్ళ నుంచి ఆకు రౌడీల దాకా, రాజకీయ ముసుగులో వైసీపీ నేతలు అనేక దారుణాలు చేశారు. శాంతిభద్రతల గురించి జగన్ మాట్లాడటం విడ్డూరం. జగన్, ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని హోం మంత్రి అనిత అన్నారు. మన రాష్ట్ర పరువు, ప్రతిష్ఠను జగన్ ఎప్పుడో తీసేశారు.ఐదేళ్ల పాలనలో ఏం చేశారనే దానిపై జగన్ మాట్లాడాలి. వైసీపీ హయాంలో ఎన్ని నేరాలు జరిగాయో లెక్కలు చూడండి. ఎన్ని నేరాలు జరిగినా జగన్ ఐదేళ్లపాటు మాట్లాడలేదు. మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరిగినా జగన్ పట్టించుకోలేదు. ఐదు నెలల్లో ఏదో జరిగిపోయిందని అభాండాలు వేస్తున్నారు. వైసీపీ పాలనలో గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా పెరిగాయి. మీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారని అనేకమందిపై కేసులు పెట్టారు. బూతులు మాట్లాడే వాళ్ళపై కేసులు పెడుతుంటే, ప్రశ్నించే వాళ్ళ మీద కేసులు పెడుతున్నాం అంటాడు. 70 ఏళ్ళ రంగనాయకమ్మ గారు నీ అసమర్థత ప్రశ్నిస్తే అరెస్ట్ చేసావ్. సామాజిక మాధ్యమాల్లో పోస్టుల పేరుతో మమ్మల్ని ఇబ్బంది పెట్టారు. అమరావతి మహిళా రైతుల గురించి నీచంగా మాట్లాడారు. దుర్గమ్మ గుడికి వెళ్లకుండా ఎలా అడ్డుకున్నారో చూశాం. డీజీపీ ఆఫీసు పక్కనున్న టీడీపీ కార్యాలయంపై దాడి చేశారు. పెన్నులు, నల్లబట్టలు వేసుకున్నా సభలకు రానీయలేదని అన్నారు. జగన్ హయాంలో పరదాలు కట్టుకుని సమావేశాలు పెట్టుకున్నారు. నువ్వు మాట్లాడుతున్నావా జగన్ ? చీకటి రోజులు అంటే ఏంటో తెలుసా జగన్ రెడ్డి ? మా అక్కని ఏడిపిస్తున్నారు అంటే, ఒక చిన్న కుర్రాడిని తగలబెట్టేసారు చూడు. అవి చీకటి రోజులు అంటే. కనీసం ఒక ఎంక్వయిరీ చేసావా జగన్ ? సోషల్ మీడియా గురించి నువ్వు మాట్లాడుతున్నావా జగన్ ? సామాజిక మాధ్యమాల్లో పోస్టుల పేరుతో మమ్మల్ని ఇబ్బంది పెట్టారు, మర్చిపోయావా ? గౌతు శిరీష, చింతకాయల విజయ్, రంగనాయకమ్మను ఇబ్బంది పెట్టారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం అంటే ఏమిటో జగన్కి తెలుసా ? జగన్ హయాంలో పోలీసులను డ్యూటీ చేయనివ్వలేదు. తన తల్లి, చెల్లి జోలికి ఎవడైనా వస్తే, మనిషి అనేవాడు లాగి పెట్టి కొడతాడు. అలాంటిది విజయమ్మ, షర్మిలపై దారుణమైన పోస్టులు పెట్టినా, జగన్ పట్టించుకోలేదు. వైసీపీ కార్యకర్త వర్రా రవీంద్రరెడ్డి విజయమ్మ, షర్మిలపై దారుణమైన పోస్టులు పెట్టారు. వైసీపీ కార్యకర్తలు సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్టులు పెడుతున్నారు. కొన్ని పోస్టుల గురించి మాట్లాడాలంటేనే సిగ్గుగా ఉంది. మమ్మల్ని మీరు పెట్టిన బాధలు సమాజానికి తెలియాలి. నాపై, నా రాజకీయ జీవితంపై అసభ్యకరంగా పోస్టులు పెట్టారు. దారుణంగా పెట్టిన పోస్టులు తట్టుకోలేకే కొందరిని అరెస్టు చేస్తున్నాం. నువ్వు ఇలాంటి పోస్టులు పెట్టిస్తుంటే, మేము చేతులు కట్టుకుని కూర్చోవాలా ? ఇలాంటి వాళ్ళని వదిలేయాలా ? ఇలాంటి వాళ్ళని అరెస్ట్ చేస్తాం.. లోపల వేస్తామని అన్నారు. ఇలా బూతులు పోస్టు చేసే వెధవలను రక్షించేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు. సభ్యత, సంస్కారం లేనివారిని వార్‌రూమ్ పెట్టి మరీ రక్షిస్తారా. ఫేక్ ఖాతాలు సృష్టించి మమ్మల్ని దారుణంగా తిడుతున్నారు. నా పేరుతో ఫేక్ ఖాతా సృష్టించి ఇబ్బందులు పెడుతున్నారు. వాళ్ల భాష గురించి మాట్లాడేందుకు సభ్యత, సంస్కారం అడ్డొస్తోంది. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టినా, వ్యాఖ్యలు చేసినా ఊరుకోం. ప్రతి ఒక్కడి సంగతి తేలుస్తాం.పోలీసులు తలెత్తుకుని విధులు నిర్వహించేలా చేస్తాం. నేరగాళ్లు అనుక్షణం భయపడేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# వైభవంగా ముగిసిన చట్ పూజ వేడుకలు

■ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ ఈటెల రాజేందర్





✍ **జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ మండలంలో చట్ పూజ వేడుకలు వైభవంగా ముగిశాయి. మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని అత్వెల్లి గ్రామ పరిధిలో గల చెరువు వద్ద జన్ సేవా సంగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చట్ పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ హాజరై శివాలయంలోని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. దీపావళి పర్వదినం అనంతరం ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన మహిళా భక్తులు ఉపవాస దీక్ష కొనసాగించి వారి భర్త ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సిరిసంపదలతో బాగుండాలని ఆకాంక్షిస్తూ వారు నివాసముండే సమీపంలోని చెరువులోకి సాయంత్రం సూర్యుడు అస్తమించిన సమయం నుంచి మరుసటి రోజు ఉదయం సూర్యుడు ఉదయించే వరకు చెరువులోనే నిలబడి పూజలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. అనంతరం జన్ సేవా సంగ్ నిర్వాకులు చట్ పూజలో పాల్గొనే వారు మూడు రోజులపాటు ఉపవాసం ఉంటారని అందుకు వారికి మరుసటి రోజు సెలవు రోజు ప్రకటించే విధంగా సహకరించాలని ఎంపీని కోరగా ఈ విషయంపై అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో జన్ సేవా సంగ్ కోఆర్డినేటర్ శ్రీకాంత్ పాండే, కపిరాజు సింగ్, సుజిత్ సింగ్, సంతోష్ పాండే, అశోక్ ప్రసాద్, దినేష్ రజాక్, అజయ్, శోభారాణి, బోలా సింగ్, నాగమణిలు పాల్గొన్నారు.




## అభిమానాన్ని చాటుకున్న యువకుడు

■ రేవంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన : పారుపల్లి రాజు

✍ **జయభేరి, నవంబర్ 8:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మూడుచింతల పల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన పారుపల్లి రాజు అనే యువకుడు రేవంత్ రెడ్డిపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా శామీర్ పేట్ లోని మాతృశ్రీ అనాధ ఆశ్రమంలో సుమారు ఇరవై మందికి అన్న సంతర్పణ చేశారు. ఈ సందర్భంగా యువకుడు రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటే తనకు ఎంతో అభిమానం అని, అతనిపై ఉన్న అభిమానంతోనే అనాధ ఆశ్రమంలో అనాథలకు అన్న సంతర్పణ చేశానని వెల్లడించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు తన వంతుగా కృషి చేస్తానని వెల్లడించారు.

## భక్తిశ్రద్ధలతో ఛట్ పూజలు



✍ **జయభేరి, నవంబర్ 8:**

కార్తీక మాసం సందర్భంగా మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ లోని పెద్ద చెరువు వద్ద ఉత్తర భారతీయులు ఛట్ పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం దీపావళి పండగ అనంతరం కార్తీక మాసంలో ఛట్ పూజలు నిర్వహిస్తారు. కాగా ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొని పూజలు నిర్వహించారు. కులమతాలకు అతీతంగా అందరూ పండగలు జరుపుకోవడం సంతోషకరమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కార్తీక మాసంలో ఉత్తర భారతీయులు ఛట్ పూజలు నిర్వహించడం ఆనవాయతీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి శామీర్ పేట మండల మాజీ ఎంపిపి చంద్రశేఖర్ యాదవ్, బీజేపీ నేతలు, తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా రక్తదానం శిబిరం

■ మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షులు ఆలీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు

✍ **జయభేరి, పరకాల, నవంబర్ 8:**

పరకాల పట్టణం ప్రభుత్వ హాస్పిటల్ నందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏనుముల. రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా పరకాల పట్టణం మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షులు మొహ్మద్ అలీ ఆధ్వర్యంలో రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. వీరితో పాటు కార్యక్రమంలో పరకాల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, పరకాల పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చ సుమన్, పరకాల పట్టణం కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మైనారిటీ సోదరులు పెద్ద ఎత్తున, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# చారిత్రాత్మక నిర్ణయాలు సీఎంతోనే సాధ్యం

■ మండల కాంగ్రెస్ అధ్యక్షులు అట్ల సందీప్ రెడ్డి



✍ **జయభేరి, వర్గల్, నవంబర్ 08 :**

రాష్ట్రంలో సాహసోపేత నిర్ణయాలు సీఎం రేవంత్ రెడ్డితోనే సాధ్యపడుతుందని వర్గల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు అట్ల సందీప్ రెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్ స్పష్టం చేశారు. శుక్రవారం వర్గల్ మండల కేంద్రంలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రూ 2 లక్షల పంట రుణమాఫీ చేయగా, కుల గణన చేపట్టి దేశంలోనే ఆయన ఆదర్శ సీఎంగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు. అంతే కాకుండా మూసి ప్రక్షాళనతో రంగారెడ్డి, హైదరాబాద్, నల్లగొండ తదితర జిల్లాలకు సాగునీరు అందనుండగా, హైడ్రాతో అక్రమ నిర్మాణాలు తొలగిస్తున్న ఘనత కాంగ్రెస్ సర్కార్ కే దక్కిందని అన్నారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రూ 500 కే గ్యాస్ సిలిండర్ పంపిణీ, పేద గృహ వినియోగదారులకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ తదితర సంక్షేమ పథకాలు వర్తింపజేస్తుండగా, త్వరలోనే రూ 5 లక్షల వ్యయంతో సొంతింటి కల నెరవేర్చనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు గోపాల్ రెడ్డి, లక్ష్మీనారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షులు బాల్రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు వహీద్, బీసీ సెల్ మండల అధ్యక్షులు కిషన్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ రమేష్ ముదిరాజ్, నాయకులు గజ్వేల్ ప్రవీణ్ గౌడ్, కటకం వెంకటరమణ, శ్రీనివాస్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, పొన్నాల నర్సారెడ్డి, భాస్కర్ గౌడ్, బచ్చు జగన్, రామచంద్రం, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## సీఐ ఆధ్వర్యంలో నాకాబందీ నిర్వహించిన పోలీసులు

■ సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధింపు



✍ **జయభేరి, నవంబర్ 8:**

మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండలం అలియాబాద్ చౌరస్తా, దొంగల మైసమ్మ వద్ద సీఐ శ్రీనాథ్ ఆధ్వర్యంలో నాకాబందీ విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐలు హారిక, దశరథ్, ఏఎస్ఐలు, సిబ్బంది కలిసి ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం సరైన పత్రాలు లేని ద్విచక్ర వాహనాలు 49, మూడు చక్రాల వాహనాలు 11,నాలుగు చక్రాల వాహనాలు9, మొత్తం 69 వాహనాలకు చలాన్లు విధించి వాహన యజమానులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ఈ తనిఖీలు చేపట్టినట్లు వారు వెల్లడించారు.

# ప్రతిధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

■ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



✍ **జయభేరి, పరకాల, నవంబర్ 8:**

పరకాల నియోజకవర్గంలోని సంగెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని,రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయిచర్ ఉండాలి అని అన్నారు. కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు. రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలికసదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణ, హమాలీలు, గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు

■ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



✍ **జయభేరి, పరకాల, నవంబర్ 8:**

పరకాల నియోజకవర్గంలోని సంగెం మండలం కుంటపల్లి గ్రామంలో నిర్వహించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పండ్లను పంపిణీ చేసి, మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు ముఖ్యమంత్రి అభిమానులు పాల్గొన్నారు.



## హాస్పటల్, బ్యాంకింగ్ సేవలు నిమిత్తం స్థానిక ప్రజలకు వెసులుబాటు కల్పించాలి



✍ **జయభేరి, పరవాడ:**

స్థానిక దీపాంజలి నగర్ క్వార్టర్స్ లో ప్రజలందరికీ ఉపయోగపడే హాస్పిటల్స్, దేవాలయాలు, మెడికల్ స్టోర్స్, బ్యాంకింగ్ సదుపాయాలు, స్కూల్స్, హోటల్ , సూపర్ మార్కెట్లు, ప్రజలకు నిత్యవసరాలకు ఉపయోగపడే ఎన్నో సదుపాయాలు కలిపించబడ్డాయి కానీ ఇప్పుడు బయట ప్రజలకు ఆ సదుపాయలు ఉపయోగపడకుండా కనుమరుగు అయ్యాయి.ఇప్పుడు ఎన్టిపిసి క్వాటర్స్ లోపలకి గత కొన్నిరోజులుగా స్థానిక ప్రజలను ఆసుపత్రి, బ్యాంకింగ్ సేవలు నిమిత్తం లోపలకి పంపించటం లేదు. దీనిపై ఎన్టిపిసి యాజమాన్యం వారితో స్థానిక ఉమ్మడి ప్రభుత్వ పాలకులు, పరిశ్రమల సంఘ నాయకులు, ఎన్టీపీసీ కంపెనీ పరిధిలో గల సర్పంచులు, ఎంపీటీసీలు చొరవ తీసుకొని బయట ప్రజలకు అవసరం నిమిత్తం క్వార్టర్స్ లోపలకు పంపే విదంగా చర్యలు చేపట్టమని ఉత్తరాంధ్ర జిల్లా బీసీ ఉపాధ్యక్షులుగా కె.కృష్ణం నాయుడు ఒక ప్రకటనలో కోరారు.

# శివాలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నమాజీ ఎమ్మెల్యే చల్లా దంపతులు



✍ **జయభేరి, పరకాల, నవంబర్ 8:**

పరకాల నియోజకవర్గంలోని ఆత్మకూరు మండల కేంద్రంలోని పంచకూట శివాలయంలో పార్వతీదేవి సమేత మహాదేవ స్వామి ఆలయ ప్రతిష్టాపన మహోత్సవంలో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి జ్యోతి దంపతులు శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి శివపార్వతుల కళ్యాణోత్సవానికి పట్టువస్త్రాలు సమర్పించారు. వేదపండితులు చల్లా దంపతులకు ఆశీర్వచనం చేయగా, ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు.

11వ శతాబ్దపు కాలం నాటి ఈ ఆలయాన్ని పునః నిర్మాణం చేయాలనే సంకల్పంతో 5 ఏండ్లు కృషిచేసిన ఆలయ పునః నిర్మాణ కమిటీని అభినందించారు. సహకరించిన దాతలకు, గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆ పరమేశ్వరుని దీవెనలతో నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీశ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాలలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

- సేవాకార్యక్రమంలో పాల్గొన్న మండల అధికారులు, సచివాలయం సిబ్బంది

**జయభేరి, పరవాడ:**

గ్రామాలని పరిశుభ్రత ఉంచే ఉద్దేశ్యంతో కేంద్రం ప్రభుత్వం మొదలుపెట్టిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుండడంతో శుక్రవారం ప్రభుత్వ ఉద్యోగులు ,సచివాలయం సిబ్బంది,డ్వాక్రా సంఘాల వివోలచే స్వచ్ఛాదంగా నిర్వహించబడుతున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం మండలంలో అన్ని గ్రామాలలో శుక్రవారం నిర్వహించబడింది .ఈ కార్యక్రమంలో పరవాడ MDO,ఈవోఆర్డి,పంచాయతీ సెక్రటరీలు,సచివాలయం సిబ్బంది పాల్గొని మొదలు పెట్టారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం వలన ఎటువంటి వ్యాధులు ప్రభలకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు అని అన్నారు.ఈ సందర్బంగా ప్రధాన రహదారికి ఇరువైపుల ఉన్న చెత్తను ఎత్తి శుభ్రం చేశారు ఈ కార్యక్రమంలో డ్వాక్రా వివోలు,ఆశ వర్క్స్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలకు

సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు.



**జయభేరి, పరవాడ:**

గత నెల స్కూల్ గేమ్స్ వారి ఆధ్వర్యంలో జరిగిన జిల్లా బేస్ పోటీలలో ప్రతిభ కనబర్చిన సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు కె .కుశ్వంత్, సత్యఆనంద్, నవనీత్ లు గుంటూరు జిల్లాలో జరుగు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనాచున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. సీతాలక్ష్మి తెలిపారు.ఎంపిక అయినా విద్యార్థులతో పాటు కోచ్ రాజేష్‌ను సంస్కృతి గ్లోబల్ స్కూల్ సీఈఓ కె. నిశాంత్ అభినందనలు తెలిపారు.

## గురుకుల విద్యార్థులంటే ప్రభుత్వానికి పట్టింపులేదు

- రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం వల్ల గురుకుల పాఠశాలల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు..
- వాంకిడి ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం తిని 60 మంది విద్యార్థులు దవాఖాన పాలైన ఘటన మరువకముందే, మంచిర్యాల గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అస్వస్థత
- పదేపదే వరుస ఫుడ్ పాయిజన్ ఘటనల జరుగుతున్నా మొద్దునిద్ర వీడని కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని
- బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ




**జయభేరి, దేవరకొండ :**

గురుకుల విద్యార్థులంటే ప్రభుత్వానికి పట్టింపులేదు అని బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ ఆరోపించారు.శుక్రవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ... రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం వల్ల గురుకుల పాఠశాలల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నాయి అని ఆయన తెలిపారు. వాంకిడి ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం తిని 60 మంది విద్యార్థులు దవాఖాన పాలైన ఘటన మరువకముందే, మంచిర్యాల గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అస్వస్థత అని గుర్తు చేశారు.పదేపదే వరుస ఫుడ్ పాయిజన్ ఘటనల జరుగుతున్నా మొద్దునిద్ర వీడని కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు.తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహార అందించి గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి అని కోరారు.ప్రభుత్వం మొద్దు నిద్ర విడి గురుకలలో ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు

- శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్



**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ రాష్ట్ర ప్రజల అభిమాన నాయకుడు,నిత్యం ప్రజా సేవకుడు, తెలంగాణ సారథి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, సహచర ఎమ్మెల్యేలు ,ప్రజా ప్రతినిధులతో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దేవరకొండ తదితర ముఖ్య కాంగ్రెస్ నాయకులు.

# అటువంటి నేరాలను పాల్పడే నిందితులకు
# తస్మాత్ జాగ్రత్త!

- సామాజిక మాధ్యమాలలో దుష్ప్రచారం, వ్యక్తి హననం, కులమత వర్గ విభేదాలు సృష్టించే వ్యక్తులను వదిలిపెట్టం : జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**జయభేరి, పరవాడ:**




అనకాపల్లి జిల్లాలో ఎస్.ఆర్ శంకరన్ సమావేశ మందిరం, గుండాల జంక్షన్ నందు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం లో సోషల్ మీడియాలో పోస్టులు, ఆర్థిక నేరాలు, సైబర్ నేరాల చేధనకు కంప్యూటరు నైపుణ్యం, మెలుకువ లతో సైబర్ మోసాలను సులువుగా చేధించవచ్చునని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ తెలిపారు. ఎస్.ఆర్ శంకరన్ సమావేశ మందిరం, గుండాల జంక్షన్, అనకాపల్లిలో నిర్వహించిన 'సైబర్ నేరాల దర్యాప్తు' కు చేపట్టాల్సిన మెళుకవులు, సాధించాల్సిన నైపుణ్యం కు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ముఖ్య అతిధిగా హాజరై శిక్షణను ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సైబర్ మోసాల కేసులను మరియు సోషల్ మీడియా కేసులు దర్యాప్తుకు సంబంధించి ప్రత్యేకమైన టూల్స్ ద్వారా ఖచ్చితమైన సమాచారం, నేరానికి పాల్పడిన ప్రదేశం గుర్తించవచ్చు అన్నారు. దర్యాప్తుకు ఉపయోగపడే సాంకేతిక నైపుణ్యం అభివృద్ధి చేసుకోవడం ద్వారా అధికారులు సైబర్ నేరాల కేసులను కనిపెట్టవచ్చన్నారు. సైబర్ నేరాల జరిగిన వెంటనే ఫిర్యాదులు ఇచ్చినట్లయితే అటువంటి వారి నగదును పోకుండా రక్షించవచ్చన్నారు. అనకాపల్లి జిల్లాకు సంబంధించి ఇప్పటి వరకు కోటి 20 లక్షల రూపాయలు పట్టుకున్నట్లు సంబంధిత కోర్టులు ద్వారా త్వరలో బాధితులకు అందజేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. రానున్న రోజుల్లో చోరీ లలో పోగొట్టుకున్న నగదు కన్నా సైబర్ మోసాల ద్వారా ప్రజలు ఎక్కువ మొత్తంలో నగదు పోగొట్టుకునే అవకాశం ఉందన్నారు. అందుకు అధికారులు ఇటువంటి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాల ద్వారా పటిష్టమైన దర్యాప్తు చేసి ప్రజలకు భరోసా కల్పించాలన్నారు. అదేవిధంగా జిల్లా పోలీస్ అధికారులు, మహిళా పోలీసులు ప్రజలకు వివిధ రూపాల్లో జరిగే సైబర్ మోసాల గూర్చి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.



దర్యాప్తు అధికారులకు అవసరమైన సాంకేతిక నైపుణ్యాన్ని అందించేందుకు గాను సైబర్ నిపుణులు సాయి రామానుజ పర్యవేక్షణలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కావున, సైబర్ మోసాల, నేరాల కేసులను దర్యాప్తు చేసే అధికారులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని, సాంకేతిక నైపుణ్యాన్ని మెరుగు పర్చుకుని, భవిష్యత్తులో పోలీసుశాఖకు పెను సవాలుగా నిలిచే సైబర్ క్రైం కు అడ్డుకట్ట వేయాలని జిల్లా ఎస్పీ అన్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు తమ వ్యక్తిగత సమాచారాన్ని అందించవద్దన్నారు. చాలామంది అత్యాశతో, అవగాహన లోపంతో సైబర్ మోసాలకు గురవుతున్నారన్నారు. సైబర్ కేసుల దర్యాప్తులో వ్యవహరించాల్సిన తీరును, ఐపి అడ్రసులు, నిందితులను గుర్తించుకుటకు మెళుకవలను తెలియజేసి, కేసుల దర్యాప్తులో తన సహకారాన్ని అందిస్తానన్నారు. అనంతరం, సైబర్ నిపుణులు సాయి రామానుజ జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అభినందించి జ్ఞాపికను అందజేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ జీ.ఆర్.ఆర్. మోహన్, సోషల్ మీడియా ఇన్స్పెక్టర్ టి.కళ్యాణి, ఐటి కోర్ ఎస్సై బి.సురేష్ బాబు, ఐటి కోర్ సిబ్బంది, అనకాపల్లి మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన పలువురు సిఐలు, ఎస్సైలు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాథమిక దశలోనే క్యాన్సర్ను అరికట్టాలి

**జయభేరి, పరవాడ:**



పరవాడ మండలం చీపురుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ కనక అప్పారావు పర్యవేక్షణలో జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కనక అప్పారావు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలు అవగహన కలిగి ఉండాలని ఈ వ్యాధి వచ్చిన వారిలో చర్మంలో మార్పులు, మల మూత్ర విసర్జనలో మార్పులు, పొత్తి కడుపులో నొప్పి, మానని పుండ్లు,రుతు క్రమంలో మార్పు, అధిక రక్త స్రావం, రొమ్ములో గడ్డలు జీర్ణ సంబంధమైన సమస్యలు మింగడంలో గొంతు ఇబ్బందులు , పుట్టుమచ్చలలో మార్పు, నిరంతరము దగ్గు, గొంతు బొంగురు పోవడం, అకస్మాతుగా బరువు తగ్గడం, మొదలగు లక్షణాలు కనిపిస్తాయి అని అన్నారు.దీనిని ప్రాథమిక దశలోనే గుర్తించినట్లయితే క్యాన్సర్ ను సులువుగా అరికట్టవచ్చునని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్పిహెచ్ఎస్ సత్యనారాయణ, గ్రామ ఏ ఎన్ ఎమ్ లు,వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## చందంపేట ఆదర్శ రైతుల నూతన కమిటీ

- అధ్యక్షుడు వాంకునావత్ సుభాష్ నాయక్

**జయభేరి, చందంపేట :**

చందంపేట ఆదర్శ రైతుల నూతన కమిటీ ఏర్పాటు జరిగింది అధ్యక్షుడిగా వాంకునావత్ సుభాష్‌నాయక్, ఉపాధ్యక్షుడు చిమట ముత్తయ్య యాదవ్, కార్యదర్శి ,కుక్కమూడి లక్ష్మయ్య, రమావత్ మోతిలాల్, సహాయ కార్యదర్శి,ఎండి సాదిక్,కేతావత్ శీను,కోశాధికారి,సత్తిరెడ్డి, ఆంకాలు నూతన కమిటీ సభ్యులు సత్యనారాయణ,వెంకట్ రెడ్డి,బెల్లి వెంకన్న,టేకులపల్లి లాలయ్య,శ్రీశైలం,పుల్ సింగ్,కొండల్ ను ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నిక చేయడం జరిగినది అనంతరం అధ్యక్షులు సుభాష్‌నాయక్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన ఆదర్శ రైతులను గ్రామాలలో రైతులకు వారధిగా పనిచేయడానికి ఏర్పాటు చేయడం జరిగింది గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం రావడంతో ఆదర్శ రైతులను తొలగించడం జరిగిన విషయం అందరికీ తెలిసిందే మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడం పట్ల ఆదర్శ రైతులను వీధుల్లో తీసుకోవాలని ఆదర్శ రైతుల నూతన కమిటీలను ఏర్పాటు చేసి సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చందంపేట మండలంలోని నూతన కమిటీని ఏర్పాటు చేసి మా జిల్లా కమిటీ ద్వారా అనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ స్వీట్లు పంచుకున్నారు శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల 12వ తేదీన హైదరాబాదులో బహిరంగ సభకు ఆదర్శ రైతు సంఘం సంఘ సభ్యులు అందరూ హాజరుకావాలని తెలిపారు చందంపేట ఉమ్మడి చందంపేట. మండలం నల్లగొండ జిల్లా. మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యువకుని హత్య తీవ్రంగా ఖండిస్తున్నాం

- రాష్ట్ర అధికార ప్రతినిది ఎల్లేష్ మాదిగ

**జయభేరి, పీఏపల్లి :**

పీఏ పల్లి మండలంలో పెద గుమ్మడం గ్రామంలో మస్క వెంకటయ్య మాదిగ యువకుని హత్య చేయడం జరిగింది ఈ హత్యను రాష్ట్ర కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం అని రాష్ట్ర అధికార ప్రతినిది ముదిగొండ ఎల్లేష్ మాదిగ అన్నారు, హంతకుల ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు, మస్కా వెంకటయ్య కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు, దళితుల పై మన దేవరకొండ నియోజకవర్గంలో హత్యలు, దాడులు, ఎక్కువ జరుగుతున్నాయి అని అన్నారు, ఈ హత్యలు ఇలానే జరుగుతే నియోజకవర్గంలో మాదిగల మనుగడే లేకుండ పోతుందని అన్నారు, అక్టోబర్ 12 నుంచి ఇప్పటివరకు దేవరకొండ నియోజకవర్గం లో ముగ్గురు మాదిగ యువకులు హత్యకు గురైనారు అని అన్నారు, హత్యలపై సిట్టింగ్ జడ్జి తో విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు, హత్యకు గురైన దళిత యువకుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు, నియోజకవర్గంలో మాదిగల ఓట్లు కావాలి కానీ మాదిగల పై దాడులు జరిగిన మాదిగలను హత్య చేసిన ఏ రాజకీయ పార్టీల నాయకులు పట్టించుకోవడం లేదు కనీసం పరామర్శించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, ఇలాగే హత్యలు దాడులు జరుగుతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని అన్నారు.

# పీల్చి పిప్పి చేస్తున్న వడ్డీ వ్యాపారులు
## రూ.100 కు 15 రూపాయిలు చేరిన వడ్డీ

**జయభేరి, నిజామాబాద్, నవంబర్ 8:**

వడ్డీ జలగల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని, వడ్డీలపై వడ్డీలు వసూలు చేస్తూ వ్యాపారులు దోపిడీ చేస్తున్నారు. ప్రైవేటు, వడ్డీ వ్యాపారుల చేతికి చిక్కి పేద లతోపాటు సామాన్యులు, చిరుద్యోగులు అల్లాడిపోతున్నారు. వడ్డీలు కట్టలేక విలవిల్లాడుతున్నారు. వ్యాపారుల వద్ద చేసిన అప్పులు సకాలంలో చెల్లించకున్నా, ప్రతి నెలా చెల్లించాల్సిన వడ్డీ సమాయానికి చెల్లించకపోయినా అప్పు తీసుకున్న వారికే కాదు.. వారి కుటుంబ సభ్యులకు కూడా చుక్కలు చూపిస్తున్నారు.అప్పులు తీర్చకుండా ఇంట్లోని ఆడవాళ్ల బట్టలు విప్పదీసి నడిరోడ్డు మీద నిలబెడదామని పరుషంగా హెచ్చరిస్తున్నారు. కిడ్నాప్ చేసి చంపేస్తామని బెదిరిస్తున్నారు. ఇంట్లో ఎదిగిన ఆడపిల్లలంటే ఎత్తుకెళ్లి పోతామని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. అప్పులు తీసుకున్నాక వారికి సకాలంలో అప్పు తీర్చే అవకాశం లేకపోవడంతో ఏం చేయాలో అర్థం కాక నానా తంటాలు పడుతున్నారు. వేధింపులకు తట్టుకోలేక,అప్పులు తీర్చే మార్గం లేక అవస్థలు పడుతున్నారు. బయట పడే మార్గం లేక బలవన్మరణాలకు పాల్పడుతున్నారుమరి కొందరు వైట్ కాలర్ ప్రొఫెషన్‌గా పన్నులు కడుతూ వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారు వారి బ్లాక్ మనీని కొందరు వ్యక్తులు ద్వారా వడ్డీ వ్యాపారంలో పెడుతున్నారు.వారి ద్వారా అవసరం ఉన్న వ్యాపారులు, సాధారణ వ్యక్తులకు అధిక వడ్డీలకు రుణాలిస్తున్నారు. విధి ఎదురు తిరిగి వ్యాపారాల్లో నష్టపోతే అప్పులు తీర్చే మార్గం లేక, వడ్డీ వ్యాపారుల వేధింపులు తట్టుకోలేక, సమాజంలో తమకున్న పరువు బజారుపాలవుతుందనే ఆవేదనతో అర్థంతరంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారుపట్టణాలు, గ్రామాలనే తేడా లేకుండా వడ్డీ వ్యాపారులు రెచ్చిపోతున్నారు. ఫైనాన్స్ వ్యాపారులు నూటికి రూ. 5 నుంచి రూ. 15 ల వరకు వడ్డీతో అప్పులు ఇస్తున్నారు.మరి కొందరు బాధితుల అవసరాన్ని ఆసరాగా తీసుకుని రూ. 20 ల వరకు వడ్డీ ఒప్పందంతో అప్పులిస్తున్నారు.

సాధారణంగా గ్రామాల్లో నూటికి రూ. 2ల చొప్పున వడ్డీకి అప్పులిచ్చే వారు. ఎప్పుడైతే రిజిష్టర్ ఫైనాన్స్ లు వడ్డీ వ్యాపారం లోకి వచ్చాయో అప్పటి నుంచి వడ్డీ వ్యాపారులకు ఇది ఓ వరంగా మారింది. మనుషుల ఆలోచనల్లో వచ్చిన మార్పు కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లో సైతం వడ్డీకి డబ్బులు బాకీ ఇచ్చేందుకు చాలామంది వెనకాడుతున్నారు. అవసరానికి అప్పులు చేసి సమయానికి అప్పు తీర్చే మార్గం లేక ఎగ్గొట్టే వారూ లేకపోలేదు.వడ్డీ వ్యాపారుల బాధితుల్లో హైదరాబాద్ కు చెందిన టాలీవుడ్ కు చెందిన ఒక నిర్మాత కూడా ఉన్నారు. వ్యాపారుల వేధింపులు భరించలేక ఆ నిర్మాత ఓ న్యూస్ ఛానల్ సీఈఓతో కలిసి నిజామాబాద్ కు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఈ విషయంలో బాధిత నిర్మాతకు న్యాయం చేయకపోగా, మధ్యే మార్గం తో వారితోనే ఒప్పందం చేసుకుని గడువు తీసుకుని అప్పు చెల్లించాల్సింది గా సూచించారు. వడ్డీ వ్యాపారులను పోలీసులు సైతం ఏమీ చేయలేరనే వాస్తవం తెలిసి సదరు నిర్మాత ఆస్తులమ్మి అప్పులు తీర్చాడు.

### ముగ్గురు ఆత్మహత్య...

వడ్డీ వ్యాపారుల వేధింపుల కారణంగానే జక్రాన్ పల్లి మండలం అర్గుల్ కుంట రాజేష్ అలియాస్ ఇటుక బట్టి రాజేష్ (42) అనే యువరైతు అప్పులోళ్ళ వేధింపులు తట్టుకోలేక చెట్టుకురేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు ముందు ఆయన తీసుకున్న సెల్ఫీ వీడియో వ్యవస్థలోని లోపాలను కళ్లకు కట్టింది.కామారెడ్డిలో కూడా ఓ కుటుంబం వడ్డీ వ్యాపారుల వేధింపులకు బలైంది. తాజాగా ఓ కుటుంబం బాసర గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. అదృష్టవశాత్తు ఆ కుటుంబంలోని ఓ మహిళను స్థానికులు రక్షించినా, మిగతా సభ్యులు నీళ్లలో గల్లంతై మృతి చెందారు. చేసిన అప్పు తీర్చకపోతే ఆడవాళ్ల ఒంటి మీద బట్టలిప్పేస్తామని వడ్డీ వ్యాపారులు హెచ్చరించి, భయపెట్టడంతో ఆత్మాభిమానం దెబ్బ తిన్న ఆ కుటుంబం బతకడం చావడమే మేలనుకుంది. అందుకే ఆత్మహత్యే శరణ్యమని భావించి గోదావరి లో దూకేసింది. నిజామాబాద్ కు చెందిన ఓ పెట్రోల్ బంక్ వ్యాపారి కూడా కుటుంబంతో సహా విజయవాడలోని ఓ లాడ్జిలో ఆత్మహత్య చేసుకున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో దారుణాలున్నాయి. వీరంతా వడ్డీ వ్యాపారుల వేధింపులకు బలైన వారే.

# విజయవంతమైన ఆర్ వి ఫౌండేషన్ మెగా రక్తదాన శిబిరం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా నిర్వహణ
- భారీగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**జయభేరి, మేడిపల్లి :**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా బోడుప్పల్, పీర్జాదిగూడ జంట కార్పొరేషన్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్ వి ఫౌండేషన్ సౌజన్యంలో రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో నిర్వహించిన "మెగా రక్తదాన శిబిరం" విజయవంతంగా ముగిసింది.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా బి బ్లాక్ అద్యక్షుడు మహేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్, బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, పీర్జాదిగూడ డిప్యూటీ



మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, కార్పొరేటర్లు, కంటెస్టెంట్ కార్పొరేటర్లు పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా పలువురు ముఖ్య అతిధులు మాట్లాడుతూ.. తుంగతుర్తి రవి ఆర్ వి ఫౌండేషన్ స్థాపించి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అందులో జంట కార్పొరేషన్ల కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమం లో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి మాట్లాడుతూ.. రేవంతన్న జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరం చేయటం సంతోషకరమణి, అలాగే తుంగతుర్తి రవి RV ఫౌండేషన్ ద్వారా ఎన్నో సామజిక కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు.

అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాలను పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,సుమారు 200 మందికి పైగా దాతలు రక్తదానం చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన బోడుప్పల్, పీర్జాదిగూడ జంట కార్పొరేషన్ల మేయర్లు,డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు,నాయకులకు మేడ్చల్ నియోజకవర్గం లోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మున్సిపల్ అధ్యక్షులు,అన్ని విభాగాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, రక్త దాన కార్యక్రమం లో పాల్గొన్న కార్పొరేషన్ ప్రజలకు, యువతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని తుంగతుర్తి రవి అన్నారు.



# ఆర్ వి ఫౌండేషన్ మెగా రక్తదాన శిబిరం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసిన మేయర్ అమర్ సింగ్
- కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు శేరి సవితారెడ్డి

**జయభేరి, మేడిపల్లి, నవంబర్ 8:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని బోడుప్పల్, పీర్జాదిగూడ జంట కార్పొరేషన్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్ వి ఫౌండేషన్ ఛైర్మన్ తుంగతుర్తి రవి సౌజన్యంతో రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో పీర్జాదిగూడ నగర పరిధి వరంగల్ జాతీయ రహదారి మేడిపల్లి శ్రీ ఆంజనేయస్వామి గుడి ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన "మెగా రక్తదాన శిబిరం"లో కాంగ్రెస్ సీనియర్ మహిళా నాయకురాలు శేరి సవితారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శేరి సవితారెడ్డి మాట్లాడుతూ..... తుంగతుర్తి రవి ఆర్ వి ఫౌండేషన్ స్థాపించి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ... ఆదర్శంగానిలుస్తున్నాడని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అందులో జంట కార్పొరేషన్ల కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా నాయకురాండ్లు శ్రీలత భద్రునాయక్, దుర్గ, శారదా గౌడ్, రమణి, అంజమ్మ, నందిత గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ఏర్పాటు

- మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



**జయభేరి, ఘట్కేసర్ :**

పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ ఎన్టీపీసీ రోడ్డు నుండి ఘనపూర్ రోడ్డు వరకు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. శుక్రవారము పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ ఎన్టీపీసీ రోడ్డు నుండి ఘనపూర్ రోడ్డు వరకు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ మాట్లాడుతూ.. జేసిబి, డోజర్, ట్రాక్టర్ పారిశుధ్య కార్మికులు రోజు ఒక ప్రదేశాన్ని గుర్తించి స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. చెత్తను రోడ్ల పై వేయకుండా చెత్త బండి లోనే వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్, కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్ కు తొంగి చూసే బుద్ధులే ఉన్నాయి

- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**జయభేరి, హైదరాబాద్:**

రేవంత్ రెడ్డి సంగెం వద్ద పాదయాత్ర కాదు. చేతనైతే మూసీ పక్కన ఇండ్లు కోల్పోయే బాధిత ప్రాంతాల్లో దగ్గర పాదయాత్ర చేయాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తా అని పాదయాత్ర చేయాలని అన్నారు. కేటీఆర్ కు తొంగి చూసే బుద్ధులే ఉన్నాయి. బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా రేవంత్, నేను కొట్లాడాము. అందుకే మేమిద్దరం కేటీఆర్ కలలోకి వస్తున్నాం. సమస్యను నేను డైవర్ట్ చేయడం లేదు. డైవర్షన్, కాంప్రమైజ్ పాలిటిక్స్ చేసే అలవాటు కేటీఆర్ కే ఉంది. జన్వాడా ఫార్మ్ హౌస్ కేసు లో కాంగ్రెస్ - బీఆర్ఎస్ కాంప్రమైజ్ అయ్యారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్టు కేసులన్నీ హంగామా చేసి చివరకు కాంగ్రెస్ - బీఆర్ఎస్ కాంప్రమైజ్ అవుతున్నారు. బీజేపీకి స్పేస్ లేకుండా చేయాలని కాంగ్రెస్ - బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయి. ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు కాకుండా, ఎన్నికలు వచ్చినప్పుడు బయటకు వస్తే వాళ్ళు లీడర్ అవుతారా ? బీఆర్ఎస్ ఇప్పుడు లేదుఇక ముందు ఉండదు. ప్రజా నిర్ణయం ప్రకారం ప్రభుత్వం ఉండాలని కోరుకుంటున్నాం. బీఆర్ఎస్ క్యాడర్ లేదు,కెపాసిటీ లేదు. బీజేపీ కార్యకర్తలపై కేసులు పెడుతున్నారు.

బీఆర్ఎస్ నేత కేసీఆర్ రెస్ట్ లో ఉన్నారు కేసీఆర్ కొడుకు యాక్టింగ్ చేస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేయడానికి బీఆర్ఎస్ కి అభ్యర్థులు దొరకడం లేదు. అభ్యర్థులు లేకపోవడంతో పోటీకి దూరంగా ఉంటున్నామని అంటున్నారు. సర్పంచ్ ల పొట్టగొట్టిందే బీఆర్ఎస్ సిగ్గు లేకుండా వాళ్ళ దగ్గరకు మళ్ళీ వెళ్తున్నారు. సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మోసం చేసిందని అన్నారు.

బీఆర్ఎస్ లో కెసిఆర్ కొడుకును ఎవరు పట్టించుకోవడం లేదు. కెసిఆర్ కొడుకు అహంకారం తల నుంచి కిందకు దించుతా. కెసిఆర్ కొడుకుకు కళ్ళు నెత్తికి ఎక్కాయి. బీఆర్ఎస్ లో క్రెడిబిలిటీ ఉన్న లీడర్ హరీష్ రావు. ప్రధానిపై ఇష్టరీతిగా మాట్లాడితే సహించేది లేదు. టివిలో, ట్విట్టర్లో తప్ప కేటీఆర్ ఎక్కడ కనిపించడం లేదు.సోషల్ మీడియాలో రేవంత్, బండి సంజయ్ ఒక్కటేనని ప్రచారం చేసే ప్రయత్నం బీఆరెస్ చేస్తుంది. నేను రేవంత్ ఒక్కటే అని చెప్పడానికి ఒక్క ఉదాహరణ చెప్పండని అన్నారు. గతంలో కెసిఆర్ గవర్నర్ కు ప్రోటోకాల్ ఇవ్వలేదు. గవర్నర్ ఖమ్మం వెళ్తానంటే కనీసం హెలికాప్టర్ ఇవ్వలేదు. రేవంత్ గుర్తుపెట్టుకో ! నీ బిడ్డ పెళ్లికి కూడా వెళ్లకుండా ఇబ్బంది పెట్టారు. నిన్ను జైలుకు పంపించారు.జైలుకు పంపించిన వారితో కాంప్రమైజ్ అవుతున్నారా?రేవంత్ కేటీఆర్ మధ్య ఒప్పందం ఉంది కాబట్టే కేటీఆర్ ను అరెస్ట్ చేయడం లేదని అన్నారు.

# ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న సింగిరెడ్డి పద్మారెడ్డి

**జయభేరి, మేడిపల్లి :**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా బోడుప్పల్, పీర్జాదిగూడ జంట కార్పొరేషన్ల కాంగ్రెస్ పార్టీ కమిటీల ఆధ్వర్యంలో ఆర్ వి ఫౌండేషన్ సౌజన్యంలో రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో నిర్వహించిన "మెగా రక్తదాన శిబిరం" విజయవంతంగా ముగిసింది.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా బి బ్లాక్ అద్యక్షుడు మహేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్, బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, కార్పొరేటర్లు, సింగిరెడ్డి పద్మా రెడ్డి, కంటెస్టెంట్ కార్పొరేటర్లు పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.

# సిఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**జయభేరి, ఘట్కేసర్ :**




ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా సందర్భంగా ఘట్కేసర్ మున్సిపల్ లోని ప్రభుత్వ కమ్యూనిటీ హాస్పిటల్ లోని రోగులకు పండ్లు, బెడ్లు పంపిణీ. అనంతరం సిఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెల్పుట కొరకు కాంగ్రెస్ కార్యకర్తల సమక్షంలో కేక్ కట్టింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, ఘట్కేసర్ సహకార బ్యాంకు చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, B బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, అధ్యక్షులు మామిండ్ల ముత్యాల్ యాదవ్, కౌన్సిలర్లు, ప్రధాన కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపిటిసి, మాజీ ఉప సర్పంచ్, మాజీ వార్డు సభ్యులు, జిల్లా నాయకులు, NSUI, యూత్ కాంగ్రెస్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మూసికి నల్గొండ పేరుతో చెక్

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 8:**

తెలంగాణ రాజకీయాలు ఇప్పుడు ఒక్క అంశం చుట్టూ తిరగడం లేదు. ప్రతి రోజూ రాజకీయం చేసుకోవడానికి చాలా టాపిక్‌లు ఉన్నాయి. వాటిలో ఒకటి మూసి ప్రక్షాళన. ఈ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ ఆరోపణలు..కౌంటర్ ఇచ్చేందుకు కాంగ్రెస్ చేస్తున్న ప్రయత్నాలతో రాజకీయం రసవత్తరంగా మారుతోంది. తాజాగా అంశంపై కాంగ్రెస్ పార్టీ అగ్రెసివ్ గా ముందుకెళ్తోంది. అందుకు కాంగ్రెస్ పార్టీకి దొరికిన ఆయుధం.. నల్లగొండ. దీంతో బీఆర్ఎస్ కూడా వెనక్కి తగ్గాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ నల్లగొండ సెంటిమెంట్‌ను పండించి.. బీఆర్ఎస్ కు చెక్ పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తోంది. మూసి ప్రక్షాళనను వ్యతిరేకిస్తే అది నల్లగొండ ప్రజల్ని వ్యతిరేకించినట్లే అన్న భావన తీసుకు వచ్చేందుకు వ్యూహాత్మకంగా ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే రేవంత్ రెడ్డి నల్లగొండ జిల్లా పరిధిలో పుట్టిన రోజున రోజు నాడు పాదయాత్ర చేశారు. మూసి ప్రాంత ప్రజలతో పాటు మూసి కాలుష్యం వల్ల పడుతున్న ఇబ్బందుల్ని ఆయన పరిశీలిస్తారు. పాదయాత్రకు నల్లగొండజిల్లాలోని మూసీ ప్రాంతాలను రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగానే ఎంచుకున్నారని అర్థమయిపోతుంది.

ఈ పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా నేతలంతా పాల్గొనడంతో పార్టీకి బలం చేకూరినట్టైంది. ఇప్పటికే కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులంతా మూసి ప్రక్షాళనను అడ్డుకంటే నల్లగొండ ప్రజలు ఊరుకోరని హెచ్చరిస్తూ వస్తున్నారు. నల్లగొండ ప్రజల్ని ఎందుకు హింసిస్తారని మూసి విషం ఎందుకు నల్లగొండ జిల్లా ప్రజలు తాగాలని ప్రశ్నిస్తూ సెంటిమెంట్ రాజకీయాలు చేస్తున్నారు. మూసి నది ఎక్కువగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే ప్రవహిస్తుంది. హైదరాబాద్ లో కలిసే మురికి , డ్రైనేజీ అంతా నల్లగొండకే వస్తోంది. దాని వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మూసీ ప్రక్షాళన చేయకపోతే ఎక్కువగా నష్టపోయేది నల్లగొండ జిల్లా వాసులేనని కాంగ్రెస్ పార్టీ నేతలు అంటున్నారు. కాంగ్రెస్ చేస్తున్న ఈ ప్రచారానికి బీఆర్ఎస్ పార్టీ కూడా ఆత్మరక్షణలో పడినట్లుగా కనిపిస్తోంది. తాము మూసి ప్రక్షాళనకు వ్యతిరేకం కాదని దానిలోని దోపిడీకే వ్యతిరేకం అంటున్నారు. అందుకే అడ్డుకుంటున్నామని అంటున్నారు. అయితే కాంగ్రెస్ నేతలు మాత్రం బీఆర్ఎస్ వాదనను తిప్పి కొట్టేందుకు రెడీ అయ్యారు. అసలు పనులే ప్రారంభించక ముందు ఈ రకమైన దోపిడీ వాదనను ప్రజలు ఎందుకు అంగీకస్తారని..పనుల్ని అడ్డుకోవడానికే ఇలా చేస్తున్నారని అనుకుంటారని అంటున్నారు. అధికారంలోకి రావాలంటే ఏ పార్టీకి అయినా నల్లగొండ జిల్లా కీలకం.

# ఈ నెల 14 నుంచి నేను నా మధిర క్లీన్ అండ్ గ్రీన్



**జయభేరి, మధిర:**

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శుక్రవారం ఉదయం మధిర క్యాంపు కార్యాలయంలో మధిర మున్సిపల్ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు. భట్టి మాట్లాడుతూ నేను నా మధిర క్లీన్ అండ్ గ్రీన్. ఈనెల 14 నుంచి ప్రారంభించాలని ఆదేశించారు. మధిర పట్టణంలోకి వచ్చే ప్రతి చోట పచ్చదనం ఉట్టిపడేలా పార్కులు ఏర్పాటు చేయాలి. రాయపట్నం బ్రిడ్జి నుంచి రైల్వే బ్రిడ్జి వరకు శివాలయం మీదుగా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి. తడి పొడి చెత్త సేకరణకు ఇంటింటికి చెత్త డబ్బాలను పంపిణీ చేయండి. ప్రతిరోజు ఇంటింటి నుండి తడి పొడి చెత్త సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలి. మధిర పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచడానికి స్వీపింగ్ మిషన్ కొనుగోలు చేయండి. మున్సిపల్ తో పాటు మండల కేంద్రాల్లో పిచ్చి మొక్కల తొలగింపుకు ట్రీ కట్టర్, గ్రాస్ కట్టర్స్ కొనుగోలు చేయాలని కలెక్టర్కు ఆదేశాలిచ్చారు. పాత డంపింగ్ యార్డ్ కు వెళ్లి ఇంటర్నల్ రోడ్డును వెంటనే పూర్తి చేయాలి. మధిర మున్సిపాలిటీలోని చెత్త సేకరించే వాహనాల మూమెంట్ తెలుసుకోవడానికి ఏర్పాటు చేసిన జిపిఆర్ఎస్ ట్రాకింగ్ ను కలెక్టర్ మొబైల్ కు కనెక్ట్ చేయాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశం ఇచ్చారు. అధునాతనంగా మధిర మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణం ఉండేలా డైమెన్షన్ వేయించాలి. ఖాళీ ప్లాట్ లలో చెత్తచెదారం లేకుండా సంబంధిత యజమానులకు అవగాహన కల్పించాలి. మధిర పట్టణంలో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అక్కడ పచ్చదనం కూడా ఏర్పాటు చేయండి. మధిర మున్సిపల్ పరిధిలో రోడ్డు హద్దులు దాటి నిర్మాణాలు జరిగితే మున్సిపల్ కమిషనర్ దే బాధ్యత. మున్సిపల్ పరిధిలోని అన్ని కాలనీలో వీధి దీపాలు వెలిగే విధంగా నిత్యం పర్యవేక్షణ చేయాలి. మధిర పట్టణంలోని వరద ముంపు ప్రాంతాల్లో సాచిరేషన్ పద్ధతిలో సిసి రోడ్లను పునరుద్ధరించాలని అన్నారు.




# అందంతో కియారా అద్వానీ మ్యాజిక్..

## రాంచరణ్ గేమ్‌ఛేంజర్ నయా లుక్ వైరల్

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ కియారా అద్వానీ. ఈ భామ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో పోషిస్తున్న గేమ్‌ఛేంజర్. శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. నవంబర్ 9న లక్నోలో గేమ్ ఛేంజర్ టీజర్ గ్రాండ్‌గా లాంచ్ చేయబోతున్న విషయం తెలిసిందే. నవంబర్ 9న మూడు రాష్ట్రాలు 11 థియేటర్లలో సాయంత్రం 4:30 గంటల నుంచి సెలబ్రేషన్స్ ఉండబోతున్నాయని తెలియజేశారు. మరోసారి టీజర్ డేట్ గుర్తు చేస్తూ కియారా అద్వానీ లుక్ విడుదల చేశారు మేకర్స్. నీలం రంగు కాస్ట్యూమ్స్‌లో హొయలుపోతూ అందాలు ఆరబోస్తున్న లుక్ నెట్టింట హల్ చల్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఈ చిత్రంలో రాజోలు సుందరి అంజలి మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తుండగా.. కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ సమకూరుస్తున్నారు. ఈ మూవీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.





# రెండు షిఫ్ట్‌ల్లో బిజీ

ఒకప్పుడు అగ్ర కథానాయికలు రెండు, మూడు షిఫ్ట్‌ల్లో పనిచేసేవారు. తమ వల్ల సినిమా షెడ్యూల్స్‌కు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకునేవారు. ఇప్పుడు అలాంటి అంకితభావం ఉన్న నాయికలు చాలా అరుదనే చెప్పాలి. ప్రస్తుతం కన్నడ భామ రష్మిక మందన్న సైతం అదే తరహాలో రెండు షిఫ్ట్‌ల్లో పని చేస్తూ బిజీగా ఉంది. ఆమె కథానాయికగా నటిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'పుష్ప2' డిసెంబర్ 5న విడుదలకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. షూటింగ్ చివరి దశకు చేరుకోవడంతో రష్మిక మందన్న ఈ సినిమా విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నది. అదే సమయంలో ఆమె సల్మాన్‌ఖాన్ సరసన నటిస్తున్న 'సికందర్' సినిమా షూటింగ్ సైతం ప్రస్తుతం హైదరాబాద్‌లోనే జరుగుతున్నది. ఈ సినిమాల కోసం రెండు షిఫ్ట్‌ల్లో పనిచేస్తున్నదట రష్మిక మందన్న. 'పుష్ప' చిత్రంలో ఆమె పోషించిన శ్రీవల్లి పాత్రకు యువతరంలో మంచి క్రేజ్ దక్కింది. ఈ నేపథ్యంలో సీక్వెల్‌లో ది బెస్ట్ పర్‌ఫార్మెన్స్ ఇవ్వాలనే తపనతో పనిచేస్తున్నదట రష్మిక. వర్క్ విషయంలో ఆమె అంకితభావాన్ని చూసిన యూనిట్ సభ్యులు ఫిదా అవుతున్నారట. ప్రస్తుతం రష్మిక మందన్న తెలుగులో కుబేర, రెయిన్‌బో, ది గర్ల్‌ఫ్రెండ్ చిత్రాలతో బిజీగా ఉంది.



# ప్రభాస్‌కు మాత్రమే సాధ్యం

దేశంలోనే అత్యంత డిమాండ్ ఉన్న సూపర్‌స్టార్లలో ఒకరిగా అవతరించారు ప్రభాస్. 'బాహుబలి' ఫ్రాంచైజీ నుంచి నిన్నమొన్నటి 'కల్కి 2898ఏడీ' వరకూ ఆయన నటించిన ప్రతి సినిమా, వందలకోట్ల వసూళ్లను రాబడుతూ ప్రభాస్ స్టామినాను తెలియజేస్తూనే ఉంది. దేశవ్యాప్తంగా విమర్శలను ఎదుర్కొన్న 'ఆదిపురుష్' సైతం దాదాపు 450కోట్ల వసూళ్లను రాబట్టిందంటే ప్రభాస్ స్టామినా ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఆయన 'బాహుబలి 2' 1800కోట్ల వసూళ్లతో దేశంలోనే అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాల్లో ఒకటిగా నిలిచింది. ఇప్పటికీ ఆ రికార్డును అందుకునే సినిమా రాలేదు. ప్రస్తుతం ఆయన జెట్ వేగంతో సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నారు. మారుతి దర్శకత్వంలో 'రాజాసాబ్', హను రాఘవపూడి దర్శకత్వంలో 'ఫౌజీ', మరోవైపు సందీప్‌రెడ్డి వంగా 'స్పిరిట్', ఇంకోవైపు ప్రశాంత్‌నీల్ 'సలార్ 2'. ఇక నాగ్ అశ్విన్ 'కల్కి 2' ఇలాగూ ఉంది. వీటిలో కొన్ని షూటింగ్ దశలో ఉంటే.. కొన్ని ప్రీప్రొడక్షన్ దశలో ఉన్నాయి. ఇదిలావుంటే.. ఈ వేగాన్ని మరింత ఉధృతం చేసే దిశగా ప్రభాస్ అడుగులేస్తున్నారు. కన్నడ సినీరంగంలో పేరెన్నికగన్న ప్రతిష్టాత్మక చిత్ర నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్. ఇప్పటికే వారు నిర్మిస్తున్న 'సలార్ 2'లో నటిస్తున్నారు ప్రభాస్. ఈ సినిమా తర్వాత 'హోంబలే' నుంచి వచ్చే మరో రెండు సినిమాల్లో ఆయన నటించేందుకు ఒప్పందం కుదిరింది. ఆ సినిమాలేంటి? దర్శకులెవరు? తదితర అంశాలపై త్వరలోనే క్లారిటీ రానుంది. అయిదు సినిమాలు ప్రస్తుతం నిర్మాణంలో ఉండగా, మరో రెండు సినిమాలకు ప్రభాస్ సైన్ చేయడం ఇప్పుడు చర్చనీయాంశమైంది.

# 'పుష్ప 2'

## ట్రైలర్ లాక్‌డ్.. బిగ్ అప్‌డేట్ ఇచ్చిన మైత్రి మూవీ మేకర్స్

మరో 27 రోజుల్లో పుష్ప గాడి రూల్ ప్రపంచవ్యాప్తంగా మొదలుకానుంది. ఎప్పుడెప్పుడా అని అటు బన్నీ అభిమానులతో పాటు మూవీ లవర్స్ ఎదురుచూస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో ఈ సినిమా నుంచి వరుస అప్‌డేట్‌లను ఇస్తున్నారు మేకర్స్. ఇప్పటికే దీపావళి పండగ సందర్భంగా రష్మిక, అల్లు అర్జున్ రొమాంటిక్ పోస్టర్‌ను విడుదల చేసిన చిత్రబృందం తాజాగా ట్రైలర్ అప్‌డేట్‌ను పంచుకుంది. పుష్ప 2 ట్రైలర్ లాక్ అయినట్లు త్వరలోనే ట్రైలర్ రిలీజ్ డేట్‌కి సంబంధించి అప్‌డేట్ ఇవ్వనున్నట్లు మైత్రీ మేకర్స్ ఎక్స్ వేదికగా ప్రకటించింది. ఇక ఈ ట్రైలర్‌తో పాటు ఈ నెలలో సినిమా ప్రమోషన్ ఈవెంట్‌లు, సాంగ్స్ లాంటివి ఉండబోతున్నట్లు తెలిపింది. దీంతో పుష్ప 2 విడుదల అయ్యేవరకు నవంబర్ మొత్తం అప్‌డేట్స్‌తో ఫ్యాన్స్‌ను ఖుషి చేయబోతున్నట్లు తెలుస్తుంది. అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో తెరకెక్కుతున్న ఈ మూవీని మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తుంది.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com